# చిక్కుళ్ళ గౌరీ వ్రతము పాట

మాంగల్య సంతాన సౌభాగ్యం కోసం రథ సప్తమితో ప్రారంభించి ఏడాది పొడుగునా ముత్తైదువులను పూజిస్తూ వారి ఆశీర్వాదాలు పొందుతూ, ఉద్యాపనగా ఒక పుణ్యస్త్రీకి చీర, రవిక, బంగారు చిక్కుడు పువ్వులు వాయనమిస్తారు అని "మిస్నేరు" లో గంగాధరం గారు తెలియచేస్తున్నారు.
ఈ వ్రతం ఆచరించే వారు ఈ క్రింది పాట పాడతారు అని తెలియవచ్చింది.

చిట్టి చిట్టిన గాని చిక్కుళ్ళ
గౌరినోము చెల్లి పట్టవే
కంటికాటుక కరగకుండా
చేతిగాజులు చెదరకుండా
కాలిమట్టెలు కదలకుండా
చీకూ చింతా చేరకుండా
చిక్కుళ్ళ గౌరినోమి చెల్లి పట్టావే
ఇడిచిన చీర కట్టకుండా
తొడిగిన రవిక తొడగకుండ
ఒంటి సొమ్ము వదలకుండ
ఇంటి పురుషుడు వెంటాడనుండ
చిక్కుళ్ళ గౌరినోము పట్టావే


మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com